# పాఠం చెప్పటం ఒక కళ

**బి.వి.పట్టాభిరామ్** పిహెచ్.డి

ఎమెస్కో

## విషయసూచిక

1. పాఠశాల అంటే ఏమిటి? .................................................. 5

2. ఉపాధ్యాయులు ఎలా ఉండాలి? .......................................... 23

3. ఎలా చెప్పాలి? ............................................................. 43

4. పాఠం చెప్పటం ఒక కళ .................................................. 57

5. గురుదేవుల పలుకే బంగారం ............................................. 71

6. బాడీ లాంగ్వేజ్ ............................................................. 85

7. విషమ పరిస్థితిలో విజ్ఞత .................................................. 94

8. పాఠంతోపాటు నేర్పవలసిన పాఠాలు .................................. 104

9. ఎందుకు చదవాలి? ....................................................... 122

10. పిల్లల్లో సృజనాత్మకత ప్రోత్సహించండి ................................ 134

11. సమాజ భవిష్యత్తుని నిర్మించేది పాఠశాలే ............................. 151

> *"On the whole that Physical, emotional and ethical integration of an individual into a complete man is fundamental aim of education."*
>
> - *UNESCO* నివేదిక

# పాఠశాల అంటే ఏమిటి?

ఒక విద్యార్థి పాఠశాలకు వెళ్ళేదారిలో దేవాలయంవద్ద శిల్పి పెద్ద బండను చెక్కటం చూశాడు. రోజూ చూసేవాడు. కొన్నాళ్ళకు అద్భుతమైన దేవతామూర్తిని మలిచాడు శిల్పి.

అది చూసిన విద్యార్థి ఆశ్చర్యంతో "ఈ బండరాయిలో ఇంత చక్కని బొమ్మ దాగి ఉందని నీకు ఎలా తెలుసు?" అని శిల్పిని అడిగాడు.

"ఆ విషయం పాఠశాలలోని మీ గురువుని అడుగు. ఆయన నాకన్నా గొప్ప శిల్పి" అన్నాడు.

ఆ పాఠశాలే దేవాలయం.

ఆ గురువే శిల్పి.

ఆ బండరాయే విద్యార్థి.

సంస్కరించబడ్డ విద్యార్థులే దేవతామూర్తులు.

విద్యను ఒక పద్ధతి ప్రకారం నేర్పడానికి ఉపయోగపడే వ్యవస్థే పాఠశాల. పాఠశాలలో గురువులు బాలబాలికలకు వారి వయసు, తెలివితేటలను బట్టి శ్రేణులుగా విభజించి నేర్పే విషయాలే పాఠాలు. గురువులు కేవలం ఆ పాఠాలే కాకుండా వాటితో పాటు అనేక ఇతర విషయాలు అంటే సమాజం, ప్రకృతి విలువల గురించి కూడా బోధిస్తూ వారిని సంపూర్ణ మానవులు (Complete Men) గా తయారు చేసి చక్కని పౌరులుగా తీర్చిదిద్దాలి. చదువుతోపాటు గురువులు ఈ విషయాలు కూడా బోధించినప్పుడు అది ఒక చక్కని పాఠశాల అవుతుంది.

★ శారీరక వికాసం (Physical Development)

★ మానసిక వికాసం (Psychological Development)

★ ప్రజ్ఞా వికాసం (Intellectual Development)

★ సాంఘిక వికాసం (Social Development)

★ చింతనా వికాసం (Thinking Development)

★ ఉద్వేగ వికాసం (Emotional Development)

★ ప్రవర్తనా వికాసం (Behavioural Development)

తరగతి గదిలో కేంద్రబిందువు విద్యార్థి. పాఠశాల వ్యవస్థను రూపొందించింది ఆ విద్యార్థి కోసమే కాబట్టి గురువులు విద్యార్థి స్వభావాన్ని బాగా అధ్యయనం చేయాలి. బంగారం స్వభావం తెలిసిన స్వర్ణకారుడిలాగ గురువులు, పిల్లల ప్రవర్తనను బట్టి స్వభావం గుర్తించాలి. ఆపైన నీటిని పాలను వేరు చేయగలిగే హంస మాదిరిగా పిల్లల్లో మంచిని పెంచి, చెడును త్రుంచి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి.

## విద్య ఒక సామాజిక అవసరం

విద్యను ఒక సామాజిక అవసరంగా గుర్తించిన ఆద్యులు, ఆనాటి విద్యను మూడు భాగాలుగా విభజించారు. అవి 6-14 సంవత్సరాల వారికి బోధించే ప్రాథమిక విద్య, 14-18 వరకు బోధించే సెకండరీ విద్య, 18-20 వరకు బోధించే యుద్ధ, సైనిక విద్యలు. ఈ మూడు విద్యలు పూర్తి చేసిన తరువాత మాత్రమే వారికి దేశపౌరసత్వం లభించేది. ప్రతి యువకుడు కొంతకాలం సైన్యంలో పనిచేయాలనే నియమం ఉండేది.

## విద్యాతత్త్వం

అనాదిగా ఎందరో మేధావులు, గురువులు, విద్యాతత్త్వశాస్త్రాన్ని బాగా అధ్యయనం చేసి, తమ తమ కోణాల్లో విద్యను బోధించే తత్త్వం తెలిపారు. వాటిలో ముఖ్యమైనవి ఇవి.

1) ఆదర్శవాదం (Idealism)
2) ప్రకృతి వాదం (Naturalism)
3) వాస్తవిక వాదం (Realism)
4) వ్యావహారిక సత్తావాదం (Pragmatism)



Patam Cheppatam oka Kala Final.pmd 6 3/24/2009, 5:30 PM